# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 123 | పేజీలు: 4 | వెల: 4/- | బుధవారం 27, నవంబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి



వయనాడ్ ఎంపీగా భారీ మెజారిటీతో గెలిచిన ప్రియాంక గాంధీకి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# దేశంలో వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని నెంబర్ వన్ గా నిలబెట్టాలి

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### విశ్వవిద్యాలయం వజ్రోత్సవ ఉత్సవాలు (డైమండ్ జూబ్లీ) ఫ్లయర్, లోగోలనీ మంత్రి తుమ్మల విడుదల

**హైదరాబాద్, నవంబర్ 26(నమస్తే ఉదయం):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని దేశంలో నెంబర్ 1 స్థానంలో నిలబెట్టడానికి అందరూ కృషి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రధానుల చేతుల మీదుగా 60 ఏళ్ల క్రితం ప్రారంభమైన విశ్వవిద్యాలయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. డిసెంబర్ లో జరగనున్న విశ్వవిద్యాలయం వజ్రోత్సవ ఉత్సవాలు (డైమండ్ జూబ్లీ) ఫ్లయర్, లోగో లనీ మంత్రి ఈ ఉదయం సైఫాబాద్ లో ఉన్న విశ్వవిద్యాలయం కమ్యూనిటీ సైన్స్ కళాశాలలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి, తెలంగాణ ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జి చిన్నారెడ్డి, వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, విశ్వవిద్యాలయ అధికారులు, బోర్డు సభ్యులు పాల్గొన్నారు. గతంలో విశ్వవిద్యాలయం సహా అనేక విద్యావ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందని తుమ్మల అన్నారు. చాలా ఏళ్ల తర్వాత వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి నియామకం జరిగిందని.. ఈ అవకాశాన్ని వినియోగించుకొని విశ్వవిద్యాలయాన్ని గతం కంటే భిన్నంగా తీర్చిదిద్దాలని సూచించారు. దేశంలోనే మన రాష్ట్రం వ్యవసాయ రంగంలో అగ్రగామిగా ఉందనీ, అలాగే విశ్వవిద్యాలయాన్ని నెంబర్ 1 స్థానానికి తీసుకెళ్లాలని తుమ్మల సూచించారు. డైమండ్ జూబ్లీ ఉత్సవాలని ఉపయోగించుకొని ఈ లక్ష్యాలని సాధించాలన్నారు. ముఖ్యమంత్రికి వ్యవసాయం అత్యంత ప్రాధాన్యత అంశం అని వివరించారు. అందుకే బడ్జెట్ లో వ్యవసాయానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని చెప్పారు. ఈ డైమండ్ జూబ్లీ ఉత్సవాలు విశ్వవిద్యాలయం భవిష్యత్తుని నిర్ణయించేలా ఉండాలన్నారు. 60 ఏళ్ల విజయాల గురించి సంతృప్తి చెందకుండా భవిష్యత్ ప్రణాళికల్ని రూపొందించాలని సూచించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి సలహాలు, ఆదేశాలు తీసుకొని ముందుకెళ్లాలన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లవేళలా తోడుంటుందని అన్నారు. అదేవిధంగా ఈనెల 30న మహబూబ్ నగర్




విశ్వవిద్యాలయం వజ్రోత్సవాల లోగో

లో రైతు సదస్సు ఉండనుందని.. 28 నుంచే ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. రైతులకి ఆచరణలో ఉపయోగపడేలా ఈ ప్రదర్శనలు ఉండాలన్నారు. చిన్నారెడ్డి కోదండ రెడ్డిలు నిరంతరము రైతులు వ్యవసాయ రంగాల గురించే మాట్లాడుతారని వారి సేవలను వ్యవసాయ విశ్వవిద్యాలయం పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.




విశ్వవిద్యాలయం వజ్రోత్సవ ఉత్సవాలు (డైమండ్ జూబ్లీ) ఫ్లయర్, లోగో లనీ ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల

ఏడాదిగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం, రైతుల సంక్షేమానికి అనేక చర్యలు చేపడుతున్నదని వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి అన్నారు. ఈ సమయంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం డైమండ్ జూబ్లీ ఉత్సవాలు జరగడం సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా ఈ వేడుకల ద్వారా రాష్ట్ర వ్యవసాయరంగ భవిష్యత్‌కి సంబంధించి వ్యవసాయ విశ్వవిద్యాలయం మంచి సందేశం ఇవ్వాలని ఆయన సూచించారు. 1971-78 ల మధ్య తాను రాజేంద్రనగర్ క్యాంపస్ లోనే వ్యవసాయ విశ్వవిద్యాన్ని అభ్యసించానని ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ జి చిన్నారెడ్డి తెలిపారు. ఉత్సాహవంతులైన ఉపకులపతి నేతృత్వంలో వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని పునర్నిర్మించా లని సూచించారు.

ఖాళీ పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈమధ్య ప్రధాని విడుదల చేసిన వంగడాల్లో తెలంగాణవి లేకపోవడం ఆలోచించవలసిన విషయం అని చిన్నారెడ్డి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 1964లో వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభిం చారని విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అన్నారు. 1964లో ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి విశ్వవిద్యాలయాన్ని, 1966లో పరిపాలన భవనాన్ని ప్రధాని ఇందిరా గాంధీ ప్రారంభిం చారన్నారు. ఇన్నేళ్ళ విశ్వవిద్యాలయ విజయాలు, సేవల్ని స్మరించు కుంటూ వజ్రోత్సవాలని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా లోగో, ఫ్లయర్ లని విడుదల చేశామన్నారు. వరి, మొక్కజొన్న పంటలు సహా విశ్వవిద్యాలయం అనేక విజయాలని సాధించింది అన్నారు. డిసెంబర్ 20, 21 తేదీల్లో ఉత్సవాల్ని నిర్వహించాలని నిర్ణయించామని భవిష్యత్తులో తేదీలు మారవచ్చని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యుజిసి చైర్మన్, ఐ సి ఏ ఆర్ డి జి, ఇక్రిశాట్ డి జి ఇంకా అనేక మంది ప్రముఖులు, మాజీ ఉపకులపతులు, వ్యవసాయ మంత్రులని ఈ వేడుకలకు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. మహబూబ్ నగర్ వాసి, విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI) చైర్మన్ శ్రీనివాసులు శెట్టి కూడా ఈ వేడుకలకు హాజరవుతారని అన్నారు.

రాష్ట్రాల్లో ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో వ్యవసాయ కళాశాలలను ప్రారంభించడానికి ముందే తమ ముందస్తు అనుమతి ఉండాలని ఐ సి ఏ ఆర్ ఈ మధ్య అన్ని రాష్ట్రాల చీఫ్ సెక్రటరీ లకి లేఖ రాసిందని జానయ్య తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించాలని సూచించారు. ఈ విషయం గురించి రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తానన్నారు. ప్రైవేట్ కళాశాల ప్రలోభాలకు గురికావద్దని ఉపకులపతి సూచించారు.

# రేవంత్ రెడ్డి పాలన పిచ్చోడి చేతిలో రాయి అన్నట్లుగా ఉంది

- కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదు.
- ఏడాది పాలనలో రేవంత్ రెడ్డి తిన్నన్ని తిట్లు ఏ పాలకుడు తిని ఉండడు.
- తెలంగాణ భవన్ ఏర్పాటు చేసిన హైదరాబాద్ జిల్లాలో జరిగే దీక్ష దివాస్ సన్నాహాక సమావేశంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- దీక్షా దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా పార్టీ నేతలకు పిలుపు

**హైదరాబాద్,నవంబర్ 26(నమస్తే ఉదయం):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ వర్గం కూడా సంతోషంగా లేదని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి పాలన పిచ్చోడి చేతిలో రాయి మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఏడాది పాలనలో ప్రజలతో ఇన్ని తిట్లు తిన్న పాలకులు గతంలో ఎవ్వరూ లేరని చెప్పారు. ఈ నెల 29 నిర్వహించననున్న దీక్షా దివస్ కార్యక్రమానికి సంబంధించి హైదరాబాద్ జిల్లా సన్నాహాక సమావేశాన్నితెలంగాణ భవన్ లో నిర్వహించారు.

ఈ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్...కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ పరిధిలో కాంగ్రెస్ కు ఒక్క సీటు కూడా ఇవ్వని నగర



ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రేవంత్ రెడ్డి ఎత్తైన కుర్చీలో కూర్చొని గొప్ప మనిషిని కావాలని భావిస్తున్నాడని....కానీ కేసీఆర్ లా ప్రజలకు మంచి చేసినప్పుడు మాత్రమే వారి గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకోగలమని గుర్తించటం లేదన్నారు. మూసీ, హైడ్రా, ఆటో డ్రైవర్లు ఇలా నగర ప్రజలపై పగ పెంచుకోని కాంగ్రెస్ సర్కార్ వారిని వేధిస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వం పెడుతున్న బాధలను చెప్పుకునేందుకు ప్రజలు తెలంగాణ భవన్‌కు వస్తున్నారని... తెలంగాణ భవన్ జనతా గ్యారేజ్ గా మారిందన్నారు.

**ఎప్పుడు ఎన్నికలు వచ్చిన మనమే గెలుస్తాం.**

కాంగ్రెస్ తప్పుడు హామీలను నమ్మి మోస పోయామని ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నా రన్నారు. వెలుగు విలువ చీకటి ఉన్నప్పుడే తెలుస్తుందని...కేసీఆర్ గారిని పొగొట్టుకున్నామని ప్రజలంతా ఆవేదనలో ఉన్నారని కేటీఆర్ అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన బీఆర్ఎస్ అఖండ మెజార్టీ గెలవటం మిగతా.. 2లో


# తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి

### త్వరగా మూడింటి అభివృద్ధికి చర్యలు

### కేంద్రమంత్రి రామ్మోహన్‌తో సిఎం చర్యలు

### త్వరగా పూర్తి చేస్తామని హామీ

**న్యూఢిల్లీ,నవంబర్26నవంబర్ 26(నమస్తే ఉదయం):** రాష్ట్రంలో విమానాశ్రయాల ఏర్పాటుకు అనుకూలమైన ప్రాంతాల గురించి కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు.. ముఖ్యంగా వరంగల్ ఎయిర్ పోర్టు పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. భూ సేకరణ ఎంత తొందరగా పూర్తయితే.. అంత త్వరగా ఎయిర్ పోర్టు నిర్మాణ పనులు చేపడతామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, ఆదిలాబాద్ ప్రాంతాల్లో ఎయిర్ పోర్టు నిర్మాణాలు చేపట్టాలని సీఎం ప్రతిపాదించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో సమావేశమయ్యారు. ఆయనతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వ హయాంలోనే వరంగల్ విమానాశ్రయాన్ని నూటికి నూరుపాళ్లు పూర్తి చేస్తామని కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు.



మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. వరంగల్‌తోపాటు మరో మూడు.. పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్ విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తమను మిగతా.. 2లో

# కులగణనతోనే ఆర్థిక, సామాజిక న్యాయం

### రాహుల్ మాట మేరకు తెలంగాణలో విజయవంతం

### ఎఐసిసి సంవిధాన్ రక్షణ అభియాన్ కార్యక్రమంలో సీఎం రేవంత్

**న్యూఢిల్లీ, నవంబర్ 26(నమస్తే ఉదయం):** తెలంగాణలో ఇచ్చిన మాట ప్రకారం కుల గణన చేపడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సంవిధాన్ రక్షణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు, దళితులకు, ఆదివాసులకు భూ చట్టాలు తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. భారత్ జోడో యాత్ర పేరిట రాహుల్ గాంధీ అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ వారి ఇబ్బందులు తెలుసుకున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో రిజర్వేషన్లు అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు గాంధీ పరివార్ ఉందని.. రాహుల్ గాంధీకి అండగా తాము ఉన్నామని వ్యాఖ్యానించారు. రైతుల తరఫున నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ అందోళన చేశారని.. అందుకే కేంద్రం నల్ల చట్టాలను వెనక్కి తీసుకుందని వివరించారు. తెలంగాణ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా కులగణన చేపట్టింది. కొన్ని చోట్ల ఇప్పటికే ప్రజల నుండి వివరాలు నమోదు చేసుకుంది. మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు క్షేత్రస్థాయిలో సర్వేను పర్యవేక్షిస్తూ సర్వే సిబ్బందికి మార్గనిర్దేశం చేస్తున్నారు. సర్వేలో మొత్తం 85 వేల మంది ఎన్యుమరేటర్లు, 8,500 మంది సూపర్‌వైజర్లు పాల్గొంటున్నారు. ఇంటి నంబరు, యజమాని పేరు నమోదు చేసే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు పాల్గొంటున్నారు. ప్రతి కుటుంబంలో సభ్యులందరి ఫోన్, ఆధార్ నంబర్లు సహా సమస్త వివరాలతో కూడిన 75 ప్రశ్నలను అడిగి నమోదు చేసుకుంటున్నారు. రాష్ట్రంలో మొత్తం 1,17,44,954 కుటుంబాలున్నాయని.. ఇళ్లను 87,092 ఎన్యూమరేషన్ బ్లాక్‌లుగా విభజించి కులగణన చేపట్టినట్లు రాష్ట్ర ప్రణాళిక శాఖ తెలిపారు.

అన్ని వర్గాలకు సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని, రాహుల్ గాంధీ నాయకత్వంలో అందరికి సామాజిక న్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే,



లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితర కీలక నేతలు హాజరయ్యారు. దేశంలో రాజ్యాంగ పవిత్రతను కాపాడింది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. గాంధీ పరివార్ రాజ్యాంగాన్ని కాపాడే ప్రయత్నం చేస్తుంటే.. మోడీ పరివార్ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేస్తోందన్గి ÷ర్ అయ్యారు. రాజ్యాంగ పరిరక్షణలో రాహుల్ గాంధీ వెంట దేశ ప్రజలంతా ఉన్నారన్నారు. ప్రతి ఒక్క వర్గానికి కాంగ్రెస్ పార్టీ న్యాయం చేసిందని.. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు కాపాడింది కాంగ్రెస్సేనని వ్యాఖ్యానించారు.

కుల గణనతోనే ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని.. ఇందుకోసమే దేశవ్యాప్తంగా కుల గుణన కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని తెలిపారు. దేశంలో సామాజిక న్యాయాన్ని అందించింది ఒక్క కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట ప్రకారమే తెలంగాణలో కుల గణన చేపట్టామని.. కుల గణన సర్వే ఇప్పటి వరకు 92 శాతం పూర్తి అయ్యిందని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జనగణన సర్వేలోనూ కులాల లెక్కలు తీయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

# జర్నలిస్టులపై మీకెందుకంత కక్ష?

- డబ్బులు చెల్లించి కొనుక్కున్నా ఇండ్ల స్థలాలు రాకుండా చేస్తారా?
- సుప్రీం తీర్పుకు ముమ్మాటికీ బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలకులే కారణం
- జర్నలిస్టుల నోటికాడ ముద్దను లాగేస్తారా?
- సుప్రీం తీర్పు బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలకుల నిర్లక్ష్య ఫలితమే
- డబ్బులు చెల్లించినా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా 17 ఏళ్లు జాప్యం చేస్తారా?
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**హైదరాబాద్,నవంబర్ 26(నమస్తే ఉదయం):** జేఎన్జే జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి కేటాయించిన ఇండ్ల స్థలాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పును వెలువరించడం అత్యంత బాధా కరం. అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పును గౌరవించా ల్సిందే. అయితే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు దక్కకపోవడానికి పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ పాలకులే ప్రధాన కారణం. 17 ఏళ్ల క్రితం పుస్తెలు తాకట్టు పెట్టి, అప్పు చేసి ఒక్కో జర్నలిస్టు రూ.2 లక్షల చొప్పున రూ.12 కోట్లు పోగు చేసి ప్రభుత్వానికి చెల్లించి జేఎన్జే హౌజింగ్ సొసైటీ పేరుతో స్థలాలు దక్కించుకున్నారు.

నాటి నుండి నేటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఏదో ఒకసాకు చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు చేతికి అందించకుండా తీవ్రమైన అన్యాయం మిగతా.. 2లో



# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న బిజెపి నాయకులు

### భారత రాజ్యాంగం ఎంతో గొప్పది

### కొత్తకోట మున్సిపల్ కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్

**కొత్తకోట, నవంబర్ 26(నమస్తే ఉదయం):**
భారత రాజ్యాంగం ఎంతో గొప్పదని కొత్తకోట మున్సిపల్ కౌన్సిలర్, బిజెపి నాయకులు కొమ్ము భరత్ భూషణ్ అన్నారు. మంగళవారం 10 వ భారత రాజ్యాంగ దినోచ్ఛవ శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్తకోట మున్సిపల్ కార్యాలయం ముంగిట,మున్సిపల్ దినసరి కార్మికుల, పర్మనెంట్ సిబ్బంది తో కలసి భారతీయ జనతా పార్టీ పట్టణ నాయకులు 10 వ భారత రాజ్యాంగ దినోచ్ఛవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 1949 నవంబర్ 26 న భారత రాజ్యాంగం, భారత పార్లమెంట్ అంగీకరించి నప్పటికీ, ఆ దినాన్ని కాంగ్రెస్ మరుగున పడవే యడం జరిగిందని, 2014 లో అధికారం లోకి వచ్చిన నరేంద్రమోడీ భారత ప్రధాని 2015 నవంబర్ 26 నుండి మరుగున పడిన ఈ దినాన్ని పార్ల మెంట్ సాక్షిగా అమలు లోకి తేవడం జరిగిందన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు 10 సం: రాలుగా దేశవ్యాప్తంగా నవంబర్ – 26 ను భారత రాజ్యాంగ దినొచ్ఛవ దినంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సబిరెడ్డి వెంకట్ రెడ్డి, పబ్బా నరేందర్ గౌడ్,ఆర్మీ బాలస్వామి,అవుల రాఘవేందర్ గౌడ్,మున్సిపల్ కార్మిక అధ్యక్షులు కృపయ్య, వెంకటయ్య,శివన్న మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కబడ్డీ క్రీడాకారులకు ప్రోత్సాహం

### జిల్లా మహిళా కబడ్డీ అసోసియేషన్ ఛైర్మెన్ డి కె స్నిగ్ధ రెడ్డి

**గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 26(నమస్తే ఉదయం):**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ మహిళా కబడ్డీ ఎంపిక ప్రక్రియ ఈ నెల 28 వ తేదీన ఉదయం 10:00 గంటలకు ఇండోర్ స్టేడియం నందు నిర్వహిస్తున్నారు.. ఆసక్తి గల మహిళా క్రీడాకారులు బరువు 75 కేజీలోపు ఉండాలని అన్నారు.ఇక్కడ ఎంపికైన మహిళా కబడ్డీ క్రీడాకారులు వచ్చే నేల 7 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు హైదరాబాద్ లాల్ బహుదూర్ స్టేడి యంలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడాలో పాల్గొనవలసి ఉంటుందని జిల్లా మహిళా కబడ్డీ అసోసియేషన్ ఛైర్మెన్ డి కె స్నిగ్ధ రెడ్డి, కన్వీనర్ అబ్రహం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆసక్తి గల ప్రతి మహిళా క్రీడాకారులు ఆధార్ కార్డ్ తో హాజరుకావాలని కోరారు.



జిల్లా మహిళా కబడ్డీ అసోసియేషన్ ఛైర్మెన్ డి కె స్నిగ్ధ రెడ్డి

# భారత రాజ్యాంగ విలువలు భవిష్యత్ తరాలకు తెలియజేయాలి: సిఐ రఘు

**రాజేంద్ర నగర్, నవంబర్ 26(నమస్తే ఉదయం):**
భారత రాజ్యాంగ విలువలో భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని లంగర్ హౌస్ ఇన్ స్పెక్టర్ రఘు అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రేమావతిపేట ప్రభుత్వ పాఠశాలలో కామన్ ప్లాట్ ఫామ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి క్రాంతి వర్మ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ రఘు ముఖ్యఅతిథిగా ఈ సందర్భంగా విద్యార్థులకు స్కేల్స్ పంపిణీ చేసి




విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్ఐ రాజకుమార్

ప్రతిజ్ఞ చేయించాలి. ఈ సందర్భంగా సిఐ రఘు... మాట్లాడుతూ... 75 ఏళ్ల క్రితం ఇదే రోజున రాజ్యాంగం ఆమోదం పొందింది అని అన్నారు అలాగే సొల్కర్ రెడ్డి మాట్లాడుతూ ...ఇది మన పవిత్ర గ్రంధం ప్రజాస్వామ్య గణతంత్ర సూత్రాల ఆధారంగానే రాజ్యాంగ రూపకల్పన జరిగింది ప్రగతిశీల సూత్రాల గురించి రాజ్యాంగంలో పొందుపరిచారు క్రాంతి వర్మ మాట్లాడుతూ... రాజ్యాంగ రచనలో భాగస్వాములను స్మరించుకోవాలి అని గుర్తు చేశారు రాజ్యాంగాన్ని సజీవంగా ఉంచడం దానిని పాలించే వ్యక్తులపై వ్యక్తులపై ఆధారపడి ఉంటుందని డాక్టర్ రాజేంద్రప్రసాద్ అన్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కేఎస్ రెడ్డి,శ్రీనివాస్, శ్రీకాంత్,స్కూల్ హెచ్ ఎం , టీచర్లు, అంగన్వాడీ టీచర్ స్కూల్ పిల్లలు పాల్గొన్నారు

# జర్నలిస్టులపై మీకెందుకంత కక్ష?

(మొదటి పేజీ తరువాయి)

చేశాయి. కేసీఆర్ పాలనలో జర్నలిస్టుల బతుకులు మరీ దుర్భరం. ఇండ్ల స్థలాలడిగితే లాఠీలతో కొట్టించారు. ప్రశ్నించే జర్నలిస్టులను వృత్తిలో కొనసాగ కుండా అడుగడుగునా అవమానించిన ఘటనలు కోకొల్లలు. నేటి సుప్రీంకోర్టు తీర్పు బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలకుల నిర్వాక, నిర్లక్ష్య ఫలితమే. ఈ రెండు పార్టీలు జర్నలిస్టులను రోడ్డు పాల్జేయడమే కాకుండా చేతికొస్తుందని వేయికళ్లతో ఎదురు చూసిన ఇండ్ల స్థలాలను చేతికి అందకుండా చేశాయి. జర్నలిస్టుల నోటికాడ ముద్దను లాగేసుకున్నాయి. సుప్రీంకోర్టు తీర్పుతో జర్నలిస్టు కుటుంబాల బాధ వర్ణణాతీతం. అసలు జర్నలిస్టుల చేసిన తప్పేమిటి? ఈ రెండు పార్టీలకు జర్నలిస్టులపై ఎందుకంత కక్ష? పైసాపైసా కూడబెట్టి డబ్బులు చెల్లించినా ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా 17 ఏళు జాప్యం చేస్తారా? నేటి సమాజంలో జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివి. చాలీచాలని జీతాలతో బతుకీడుస్తున్నారు. అయినా తమ వార్తలతో నిరంతరం సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు అహర్నిశలు తపన పడతున్నారు. ప్రభుత్వం వాళ్లకు కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా అన్యాయం చేస్తోంది. వాళ్లకు హెల్త్ కార్డులు కూడా పనిచేయడం లేదు. ఉండటానికి ఇండ్లు లేక అద్దె కట్టలేక, పిల్లలు ఫీజులు కూడా చెల్లించే స్థోమత లేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడు తున్నారు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా కుటుంబం కంటే సమాజాన్ని చైతన్యవంతం చేయడమే ప్రధానమని నమ్మి జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నామని తక్కువ అంచనా వేసుకోవద్దు:రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

### ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించడం సంతోషకరం

**రాజేంద్రనగర్, నవంబరు 26 (నమస్తే ఉదయం):** ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు తాము తక్కువనే అం చనా వేసుకోవద్దని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సమస్యలను ఎదుర్కొనే శక్తి ఉంటుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి రోనాల్డ్ రోస్ కుమార్తె, అతిరాయి రోస్ సహకారంతో రూ.60వేల తో కొనుగోలు చేసిన పుస్తకాలను మంగళవారం పద్మశాలిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి పాల్గొని ప్రసంగించారు. చదువుకుంటున్న సమయంలోనే చిన్నారి అతిరాయి రోస్ ప్యాకెట్ మనీగా దాచుకున్న డబ్బుతో లైబ్రెరీకి కావాల్సిన పస్తకాలను కొని ఇచ్చి ఆదర్శంగా నిలవడం అభినందించదగ్గ విషయమన్నారు. పుస్తకం ఆలోచన విధానాన్నే మారుస్తుందన్నారు. మంచి పుస్తకం మనతో ఉంటే మన వ్యక్తిత్వం లో అనేక రకాల మార్పులు వస్తాయన్నారు. పాఠశాల కు అండగా ఉన్న నిర్మాణ్ సంస్థ సీఈఓ మయూర్ పట్నాల బృందానికి ధన్యవాదాలు తెలిపారు. మంచి మనుసులుగా ఉండాలన్నారు. . నాకు ఇద్దరు అమ్మాయిలు– వారిని పొద్దునే బస్సు ఎక్కించాలి. తిరిగి తీసుకురావాలి. మీరు అలా కాదు. మీ పని మీరే చేసుకొని స్కూల్ కు వస్తారన్నారు. మీరు అన్ని విషయాలలో రాణిస్తారని, బాగా చదువుకున్నప్పుడు ప్రైవేట్ పాఠశాలలో చదివే విద్యార్థులతో పోటీ పడే అవకాశం ఉంటుందన్నారు. మన కటుంబ స్థితి గతులను మార్చాలంటే చదువు ఒక్కటే మార్గం అన్నారు. చదువ వదిని వెళితే



అతిరాయి రోస్‌తో కలసి లైబ్రెరీని ప్రారంభిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

చాలా ఇబ్బందులు పస్తాయన్నారు. చదువుకుంటునే అతిరాయి పదశాలిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు నందించడం సంతోషకరం అన్నారు. పాఠశాలలో 536 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారని మీ పాఠశాలకు కావాల్సిన ఉపాధ్యాయులను ఇవడానికి ప్రయత్నిసా 1 నన్నారు. స్కూల్ చాలా బాగుందని, డిజిటల్ ల్యాబ్ కూడా ఉందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను బాగా న్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ చాలా అవసరం అని అదే సమయంలో అమ్మ నాన్నల మాట వినాలని చదివించాలన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ చాలా అవసరం అని, అదే సమయంలో అమ్మనాన్నల మాట వినాలని సూచించారు. చెడగొట్టె స్నేహితులకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.రాములు, మండల విద్యాధికారి శంకర్ నాయక్, పాఠశాల ప్రధానోపద్యాయులు డి.రవి. ఉపాధ్యాయులు రూసా, కిరణ్ కుమార్ రెడ్డి, ప్రకాశ్ లింగం, ప్రకాశ్ గౌడ్ , శ్రీనివాస్ రెడ్డి, సాదత్ అలీ, మాధవి, రాజు, శ్రీధర్, రాములు, మహేశ్, బస్తీ పెద్దలు పాల్గొన్నారు.

# తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

కోరారన్నారు. అయితే పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం విషయంలో ఫీజిబిలిటీ స్టడీ చేయాల్సి ఉందన్నారు. అందుకు సంబంధించిన నివేదిక సానుకూలంగా వస్తే.. అనంతరం భూసేకరణకు వెళ్ల వచ్చని ఆయన చెప్పారు. ఇక ఆదిలాబాద్ విమానాశ్రయం మాత్రం రక్షణ శాఖ పరిధిలో ఉందని గుర్తు చేశారు. ఆ శాఖ నుంచి అనుమతి వస్తే.. ఆదిలాబాద్‌లో విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అదీకాక ఆదిలాబాద్‌కు ఓ వైపు చత్తీస్‌గఢ్, మరోవైపు మహారాష్ట్రలు సరిహద్దులు ఉన్నాయన్నారు. దీంతో ఆ దరిదాపుల్లో విమానాశ్రయం లేదని గుర్తు చేశారు. అక్కడ విమానాశ్రయం ఏర్పాటు చేస్తే చాలా మందికి ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కె. రామ్మోహన్ నాయుడు అభిప్రాయపడ్డారు. మరోవైపు వరంగల్ విమానాశ్రయం విషయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రో యాక్టివ్‌గా వ్యవహరిస్తూ.. భూసేకరణకు ఇప్పటికే సర్క్యులర్ సైతం జారీ చేసిందని ఆయన వివరించారు. ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా వరంగల్‌లో విమానాశ్రయాన్ని నిర్మిస్తామని ఆయన ప్రకటించారు. ఢిల్లీ పర్యటన కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ సోమవారం హైదరాబాద్ నుంచి బయలుదేరి వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బిజీ బిజీగా గడుపుతున్నారు. మంగళవారం ఉదయం కేంద్ర పౌర విమానాయానశాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. అంతకుముందు పౌర విమానయాన శాఖ మంత్రి కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి విచ్చేయడంతో.. ఆయనకు ఎదురేగి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇద్దరు ఆలింగనం చేసుకున్నారు. ఆ తర్వాత తన కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలను కేంద్ర మంత్రి శాలువాలతో సత్కరించి.. తిరుమల శ్రీవారి ప్రతిమలను వారికి అందజేశారు. అనంతరం వారు.. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతోపాటు ఆ శాఖకు చెందిన ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు.
తెలంగాణలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటుకు అనుమతితోపాటు వరంగల్ విమానాశ్రయం అంశాలపై వారు కులంకుషంగా చర్చించారు. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్రమంత్రు లను సైతం సీఎం రేవంత్ రెడ్డి కలవనున్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు,నిధులు తదితర అంశాలను ఈ సందర్భంగా వారితో సీఎం చర్చించనున్నారు.

# రేవంత్ రెడ్డి పాలన పిచ్చోడి చేతిలో రాయి అన్నట్లుగా ఉంది

(మొదటి పేజీ తరువాయి)

ఖాయమని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మంత్రి పదవులు, ఇతర పదవులు అనుభవించిన వారు పార్టీ మారినప్పటికీ కార్యకర్తలు మాత్రం బీఆర్ఎస్ కు కొండంత అండగా ఉన్నారని చెప్పారు. కష్ట సమయంలోనే ఎవరు మనవారు, ఎవరు బయట వాళ్లు అనేది తెలుస్తుందని చెప్పారు.

### హైదరాబాద్‌ను నాలుగు ముక్కలు చేసే కుట్ర

ఓఆర్ఆర్ లోపల ఉన్న హైదరాబాద్ ని మూడు లేదా నాలుగు ముక్కలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నాడని కేటీఆర్ ఆరోపించారు. హైదరాబాద్ ఇమేజ్ ను డ్యామేజ్ చేసే కుట్రలో బీజేపీకి కూడా భాగం ఉందన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై ఎంపీ ఎన్నికల్లో చెరి ఎనిమిది సీట్లు వచ్చేలా ప్లాన్ చేసుకున్నారని కేటీఆర్ అన్నారు. కానీ బీజేపీకి బీఆర్ఎస్ బీ టీమ్ అంటూ తప్పుడు ప్రచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతలు మొదలు పెట్టగానే... ముందుగా ప్రభుత్వానికి మద్దతిచ్చింది బీజేపీ నేతలు రఘునందన్, బండి సంజయ్ లేనని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ రెండు పార్టీల చీకటి దోస్తానాను ప్రజలు గమనిస్తున్నారన్నారు. బీజేపీకి, కాంగ్రెస్ అధిష్టానానికి రేవంత్ రెడ్డి డబ్బుల మూటలు పంపిస్తున్నారని కేటీఆర్ విమర్శలు చేశారు. బీజేపీతో కలవాల్సిన అవసరం బీఆర్ఎస్ కు లేనే లేదని తేల్చిచెప్పారు.

### ఏ వర్గం సంతోషంగా లేదు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఏ వర్గం సంతోషంగా లేదని కేటీఆర్ అన్నారు. రైతులు, నేతన్నలు, ఆటో డ్రైవర్లు, మహిళలు, వృద్ధులు, ఉద్యోగులు, విద్యా ర్థులు, నిరుద్యోగులు, గురుకులాల్లో విద్యార్థులు, రిటైర్డ్ ఉద్యోగులు ఇలా ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను పార్టీ శ్రేణులను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నిత్యం జనంలో ఉండి ప్రజల కష్టాల్లో తోడు ఉండే వారందరికీ అవకాశాలు లభిస్తాయని కేటీఆర్ చెప్పారు.

దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతంగా చేయాలని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా కేటీఆర్ పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, మాగంటి గోపినాథ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, ఎమ్మెల్సీ మధుసూదనా చారి, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య సహా బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

# కేసీఆర్ దీక్షాదివస్ ప్రజల బ్రహ్మాస్త్రం

- ప్రాణాలకు తెగించి తెలంగాణ సాధించిన నేత కేసీఆర్
- ఆయన పదేళ్ళ పాలన ఒక స్వర్ణ యుగం
- ఇప్పుడు కాంగ్రెస్ పాలన మరో రాతియుగం
- సీఎం రేవంత్ ది బూతులనోరు.. అబద్దాల కోరు
- కాంగ్రెస్ కొమ్ముగాస్తున్న పోలీసులు
- వారి పేర్లను పింక్ బుక్ లో ఎక్కిస్తు న్నాం
- వచ్చేది మళ్లీ కేసీఆర్ సర్కారే
- అందరి లెక్కలు తేలుస్తాం
- 'దీక్షాదివస్' సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి



**నిజామాబాద్,(నమస్తే ఉదయం):**
రేవంత్ రెడ్డి ఎల్–3సీఎం. లంగా,లఫంగా, లుచ్చా మాటలతో తెలంగాణను ముంచిండు. రైతు బంధు కాంగ్రెస్ రాబందుల పాలయింది. కాంగ్రెస్ రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి రైతులకు టోపీ పెట్టింది. పెన్షన్లు పెరుగుడు దేవుడెరుగు ఉన్న పెన్షన్లకే మంగళం పాడిండు. పెన్షన్లు ఇవ్వకుండా అవ్వాతాతల, అక్కాచెల్లెళ్ల, విధివంచితుల కడుపు కొట్టిన ఘనుడు రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ నికృష్ట పాలనతో ఏడాదిలోనే అన్నివర్గాల ప్రజల్లో తీవ్ర అసహనం కనిపిస్తోంది.సొంత నియోజకవర్గం కొడంగల్ లోనే రేవంత్ రెడ్డి పై ప్రజలు తిరగబడుతుండ్రు.

నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేపట్టిన కేసీఆర్ 'దీక్షదివస్' చారిత్రక ఘట్టం ప్రజల చేతిలో తిరుగులేని బ్రహ్మాస్త్రమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. ఈనెల 29 తేదీన చేపట్టనున్న దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ముఖ్య నాయకుల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాణాలకు తెగించి తెలంగాణ సాధించిన నేత కేసీఆర్ అని అభివర్ణించారు. నాడు తెలంగాణ ద్రోహులను తరిమికొట్టింది ఈ బ్రహ్మాస్త్రమే. నేడు మళ్లీ చిట్టినాయుడి ముసుగులో ఉన్న ద్రోహులను తరిమికొట్టేది ఈ బ్రహ్మాస్త్రమే అని ఆయన అన్నారు

నాడు తెలంగాణ సాధనలో కేసీఆర్ దీక్షా దివస్ చెరగని సంతకమయితే.. నేడు అనుముల రేవంత్ రెడ్డిది అంతులేని అవినీతి సంతకమన్నారు. ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను భుజానికెత్తుకొని ఏప్రిల్ 27, 2001 నాడు గులాబీ జెండాను ఎగరవేసిన కేసీఆర్ స్వరాష్ట్ర సాధనకు కర్మ,కర్త,క్రియ అని ఆయన అభివర్ణించారు.

కేసీఆర్ చచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో నవంబర్ 29, 2009న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిందన్నారు. మళ్లీ ఈరోజు అవే పరిస్థితులు కనిపిస్తున్నాయని జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.అవే నిర్భంధాలు, అవే అణచివేతలు, అవే దుర్భర పరిస్థితుల నేపథ్యం కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కనిపిస్తు న్నాయన్నారు.

కేసీఆర్ పదేళ్ళ పాలన ఒక స్వర్ణ యుగం. ఇప్పుడు కాంగ్రెస్ పాలన మరో రాతియుగం అని ఆయన మండిపడ్డారు. సీఎం రేవంత్ ది బూతులనోరు. ఆయనొక అబద్దాల కోరు అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తెలంగాణకు మళ్లీ అదే అంధకారం వచ్చింది. చిట్టినాయుడి చిల్లర పాలనలో సంపన్న వర్గాల నుంచి అట్టడుగు వర్గాల వరకు అందరూ బాధపడు తున్నారు.

కేసీఆర్ పదేళ్ల పాలనలో పాడి పంటలతో పచ్చబారిన తెలంగాణ గడ్డ నేడు కాంగ్రెస్ ఏడాది పాలనలో మళ్లీ ఎండి పోయింది. కాంగ్రెస్ కాలకేయుల చేతిలో ప్రజలు దగా పడ్డరు. రేవంత్ రెడ్డి కి దమ్ముంటే ప్రజలకు సమాధానమివ్వాలి. 2లక్షల రుణమాఫీని ఇంకా ఎందుకు పూర్తి చేయలేదు?. రైతులు, కౌలు రైతులకు ఇస్తామన్న రూ.15వేల భరోసా ఎందుకు ఇవ్వడంలేదు?. ఉపాధి హామీ రైతు కూలీలకు ఏడాదికి ఇస్తాన్న 12వేలు ఎందుకు ఇవ్వలేదు? పది రకాల పంటలకు ఇస్తామన్న బోనస్ ఏమైంది?.మీ ఏడాది పాలన అంత బాగుంటే అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలియజేసే దుస్థితి ఎందుకు వచ్చింది?.

వద్దురో నాయనా ఈ దగాకోరు కాంగ్రెస్ పాలన అంటూ ప్రజలు ఎందుకు భగ్గుమంటున్నారు?.

పురుగుల భోజనం తినలేమని గురుకుల పిల్లలు ఎందుకు వీధిన పడ్డారు?.48మంది విద్యార్థుల మృతిపై ఏం చెబుతారు?. స్కాలర్ షిప్పుల కోసం విద్యార్థులు ఎందుకు పోరాడుతున్నారు?.

ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఎందుకు రోడ్లమీదు కొస్తున్నారు? రుణమాఫీ, రైతు బంధు కోసం రైతన్నలు ఎందుకు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు?.జీతాల కోసం ఆశాలు, అంగన్ వాడీలు ఎందుకు ఉద్యమిస్తున్నారు?.

డీఏ, పీఆర్సీ కోసం ప్రభుత్వ ఉద్యోగులు ఎందుకు ఆందోళన చెందుతున్నారు?. నిధులు విడుదల చేయాలంటూ గ్రామ పంచాయతీ సిబ్బంది ఎందుకు నీ పోలీసులతో లాఠీ దెబ్బలు తింటున్నారు?.

ఫార్మా కంపెనీలను వ్యతిరేకిస్తూ పల్లె ప్రజలు ఎందుకు తిరగబడు తున్నారు?. ఇండ్లు కూలగొట్టొద్దని హైడ్రా బాధితులు ఎందుకు మర్ల బడుతున్నారు?.

మూసీ పరివాహక నివాసితులు కాంగ్రెస్ పాలనపై ఎందుకు శాపనార్థాలు పెడుతున్నారు?. సమస్యలు పరిష్కరించాలంటూ పోలీసులు ఎందుకు రోడ్లు ఎక్కారు?. కల్యాణ లక్ష్మీ పథకాన్ని ఎందుకు కాలదోషం పట్టించావు?. మహాలక్ష్మి పథకానికి ఎందుకు చెదపడుతోంది?.

నువ్వు ఘనంగా చెప్పిన నిరుద్యోగ భృతి ఏమైంది?. ఇలా నువ్వు మోసం చేయని ప్రజలెవరయినా ఉన్నారా?.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలపై ఆరాచకాలు పెరిగాయి. బీఆర్ఎస్ శ్రేణులపై దాడులు చేస్తున్నారు. నన్ను కూడా వేధిస్తున్నారు. పోలీసులు అరాచక శక్తులకు కొమ్ము కాస్తున్నారు. అందరి పేర్లు పింక్ బుక్ లో ఎక్కిస్తున్నాం. వచ్చేది మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే.

అందరి లెక్కలు తేలుస్తాం అని ఆయన హెచ్చరిం చారు. పోవాలి కాంగ్రెస్.. మళ్లీ రావాలి కేసీఆర్ అంటూ దీక్షదివస్ స్ఫూర్తితో పోరాడుదాం.కాంగ్రెస్ సర్కార్ ను తరిమికొడదాం అని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో దీక్షా దీవాస్ జిల్లా ఇంఛార్జ్ ఫారుక్ హుస్సేన్,మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు బిగాల గణేష్ గుప్తా, బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ వి.జి గౌడ్, మాజీ జడ్పి ఛైర్మన్ విఠల్ రావు, సీనియర్ నాయకులు రాజారాం యాదవ్, రాంకిషన్ రావు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



హాస్టల్లో విద్యార్థులను వసతులపై అడిగి తెలుసుకుంటున్న ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు

# వసతి గృహాల్లో అన్ని సౌకర్యాలు ఉండాలి

**- మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు**

**వసతి గృహాలను తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి**

**గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 26(నమస్తే ఉదయం):** వసతి గృహాలలో పారిశుద్ధ్యంతో పాటు వంట గది, స్టోర్ రూమ్ ల నిర్వహణ బాగుండాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం గద్వాల మండలంలోని పుటాన్ పల్లి గ్రామంలో గల గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాన్ని ఆయన ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆకస్మికంగా తనకి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వసతి గృహాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు వారికి మంచి ఆహారం, మెరుగైన ఆరోగ్యం, విద్య సౌకర్యం కల్పించేందుకు వసతి గృహాలలో మంచి సదుపాయాలు కల్పించాలన్నారు. వారి మానసిక అభివృద్ధికి డైట్, కాస్మోటిక్ చార్జీలను గతం కన్నా 40 శాతం ఎక్కువ పెంచడం జరిగింది తెలిపారు. వసతి గృహాల నిర్వాహకులు వారి పట్ల నిర్లక్ష్యం వహించకుండా మంచి భోజనంతో పాటు పరిసరాలను ఉంచాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 3వ తరగతి నుండి 7 తరగతి వరకు డైట్ ఛార్జీలు నెలకు రూ.950 నుండి రూ.1,330 కి పెంచడం జరిగిందని, 8 నుండి 10 తరగతీ వరకు నెలకు రూ.1,100 నుండి రూ.1,540కి పెరిగాయన్నారు. అలాగే ఇంటర్మీడియట్ నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయి విద్యార్థులకు నెలకు రూ.1,500 నుండి రూ.2,100 కి పెంచడం జరిగిందని తెలిపారు.
అదనంగా విద్యార్థులు సరైన వ్యక్తిగత పరిశుభ్రతను పాటించేలా చూసేందుకు కాస్మెటిక్ ఛార్జీలను కూడా గణనీయంగా పెంచబడ్డాయన్నారు.

# రహదారులు బాగుంటేనే గ్రామాల అభివృద్ధి

**- గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వనల్ల హన్మంతు**

**సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజన హనుమంతు**

**గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 26(నమస్తే ఉదయం):** ఎన్ఆర్ఇజీఎస్ నిధుల నిర్మిస్తున్న సీసీరోడ్డు నిర్మాణానికి మంగళవారం కేటిదొడ్డి మండల కేంద్రంలో గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వనల్ల హన్మంతు భూమి పూజ నిర్వహించి, అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు చైర్మన్ మాట్లాడుతూ... గద్వాల ఎమ్మెల్యే బండ్ల



కేటి దొడ్డి మండల కేంద్రంలో సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు

కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో రూ.20లక్షల ఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి కేటిదొడ్డి గ్రామంలో మేయిన్ రోడ్డు నుంచి గ్రామ పంచాయతీ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కృష్ణమోహన్, ప్రత్యేక అధికారి లక్ష్మీ నారాయణ, డి.ఇ లక్ష్మన్న, పంచాయతీ కార్యదర్శి సత్యన్న, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉరుకుందు, యుగేందర్ గౌడ్, టీచర్ గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకోటలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**కొత్తకోట, నవంబర్ 26(నమస్తే ఉదయం):** కొత్తకోట మండల కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తకోటలో మంగళవారం డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నాయకులు జరుపుకున్నారు.
ఈ కార్యక్రమం కొత్తకోట మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జేజి




భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న అంబేద్కర్ సంఘ నాయకులు

ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో కార్యక్రమానికి మదనపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బోయజ్, కొత్తకోట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు, కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి , వనపర్తి జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వామన్ గౌడు, కొత్తకోట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొమ్ము భరత్ భూషణ్, జె డేవిడ్ రాజ్ ,బి నీక్సన్,గాడిలా ప్రశాంత్,బాలస్వామి, వనపర్తి శ్రీనివాస్ రెడ్డి, కొమ్ము క్రాంతి కుమార్, ముజీబ్, కొమ్ము సుజ్ఞానం,ఎన్ రమేష్( సామ్రాట్) , జె ఆర్ కుమార్, జె కె ప్రసాద్, వినోద్ కుమార్, రబ్బి, పద్మ నెహ్రు, శ్రీనివాసులు,పద్మ కుమార్, కళ్యాణ్, టోనీ, చరణ్, తదితరులు రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.





సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న స్థానిక నాయకులు, పైప్ లైన్ ద్వారా కెమికల్ వ్యర్థాలను మూసీలోకి వదలడానికి ఏర్పాటు చేసుకున్న స్థావరం

# మూసీలోకి రసాయన వ్యర్థాలను డంపింగ్ చేస్తున్న కెమికల్ మాఫియా

**రాజేంద్రనగర్, నవంబరు26(నమస్తే ఉదయం):**
మూసీ లోకి కెమికల్ వ్యర్థాలను డంపింగ్ చేస్తున్న ముఠా ను సోమవారం అర్ధరాత్రి స్థానికులు పట్టుకుని రాజేంద్రనగర్ పోలీసులకు అప్పగించారు. లంగర్ హౌజ్ బాపూఘాట్ బ్రిడ్జి సమీపంలో హైదర్ గూడ మూసీ వద్ద, ఈసా, మూసీ సంగమం ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండ కెమికల్ డంపింగ్ దందా చేస్తున్నట్లు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న హైడ్రో క్లోరిక్ యాసిడ్ ఉన్న ట్యాంకర్ (ఏపీ28 టీడీ-4699)ను పరీక్షల నిమిత్తం పొల్యుషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ) అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్థలం లీజుకు తీసుకుని నడుపుతున్న అలీ శేఖర్ తో పాటు ఆ స్థలాన్ని అద్దెకు తీసుకుని ట్యాంకర్ల ద్వారా కెమికల్ డం పింగ్ చేస్తున్న వెంకటేశ్ ను రాజేంద్ర నగర్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు సమాచారం. ఈ సం ఘటనపై మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివా్రెడ్డి, వివిధ పారీల నాయకులు ఎన్.మల్లారెడ్డి, ఎం.కొమురయ్యలతో పాటు రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ కె.క్యాస్ట్రో తహసీల్దార్ బి.రాములు సందర్శించి వివరాలను సేకరించారు.

**ఐదు సంవత్సరాలుగా గుట్టు చప్పుడు కాకుండ :**

బాపూఘాట్ బ్రిడ్జి ని ఆనుకుని హైదర్ గూడ మూసీ ని ఆనుకుని ఉన్న స్థలంలో ఉప్పర్ పల్లికి చెం దిన అలీ శేఖర్ అనే వ్యక్తి ఇసుక, కంకర మెటిరియల్ లు విక్రయిస్తున్నాడు. అతను వెంకటేశ్ అనే మరొకరికి స్థలం లీజు కు ఇవ్వడంతో ఆయన లారీల పార్కింగ్ పేరుతో కెమికల్ వ్యర్థాలను మూసీలోకి డంపింగ్ చేస్తున్నట్లు తెలుస్తుంది.

**మూసీలోకి పైవులైన్ వేసి కెమికల్ వ్యర్థాలను డంపింగ్ చేస్తు...**

హైదరూడ -బాపుఘాట్ సమీపంలో ఈసా, మూసీ సంగమం ప్రాంతంలో స్థలం లీజుకు తీసుకున్న వెంకటేశ్ 60 మీటర్ల దూరం కాలువ తీసి అందులోంచి మూసీనది లోకి పైప్ లైన్ వేసి కెమికల్ వ్యర్థాలను పంపిస్తున్నాడు. ఈ తంతు గత ఐదు సంవత్సరాలుగా సాగుతున్నట్లు తెలిసింది. షాద్ నగర్, కొత్తూరు. బాలానగర్ ప్రాంతాల నుంచి కెమికల్ వ్యర్థాలతో వస్తున్న ట్యాం కర్ తో ఒప్పందం కుదుర్చుకుని ఒక్కో ట్యాంకర్ నుంచి రూ.25వేల వరకు వసూలు చేస్తు కెమికల్ వ్యర్థాలను మూసీలోకి వదులుతున్నట్లు సమాచారం.

**ఘాటైన వాసనలు వస్తుండటం గమనించి :**



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

బాపూఘాట్ ను ఆనుకుని ఉన్న దేవాలయంలో బస చేస్తున్న అయ్యప్ప స్వాములకు గత కొన్ని రోజులుగా రాత్రివేళలలో మూసీ లోంచి ఘాటైన వాసనలు వస్తున్నాయి. తెల్లవారు జామున లేచి స్నానాలు చేసే స్వాములు ఘాటైన వాసనల వల్ల ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దీంతో ఏం జరుగుతుందో.. చూద్దామని సోమవారం రాత్రి మెళకువ ఉన్నారు. అర్ధరాత్రి 2 గంటల సమయం లో కెమికల్ వ్యర్థాలతో వచ్చిన ట్యాంకర్ అలీ శేఖర్ ఇసుక డంపింగ్ కేంద్రం వద్ద ఆపి ఉండటం గమనించారు. ఆ సమయంలో ఘాటైన వాసనలు ఎక్కువ కావడంతో కొందరు స్వాములు అక్కడికి వెళ్లి చూసారు. ఆ సమయంలో మూసీ పైన మ్యాన్ హెూల్ చేసి పైపులైన్ గూండా కెమికల్ వ్యర్థాలను



పోలీసులు స్వాదీనం చేసుకున్న ట్యాంకర్

మూసీలోకి పంపిస్తున్నట్లు గమనించారు. వెంటనే స్థానికులకు సమాచారం ఇవ్వడమే కాకుండ 100 కు డయల్ చేయగా అత్తాపూర్ పెట్రోలింగ్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ట్యాంకర్ డ్రైవర్ దేవదాసు ను పట్టుకున్నారు. కెమికల్ ట్యాంకర్లు ఎక్కడ ను లిచి తీసుకువచ్చావని అడుగగా షాద్ నగర్ నుంచి తీసుకువచ్చానని తెలిపాడు.

**సంఘటనా స్థళాన్ని పరిశీలించిన ప్రజా ప్రతినిధులు, నాయకులు -**

బాపుఘాట్ బ్రిడ్జి వద్ద హైదర్ గూడ మూసీ ప్రాంతంలో కెమికల్ వ్యర్థాలను డంపింగ్ చేస్తున్న ప్రాంతాన్ని మంగళవారం మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ నాయకులు ఎన్.మల్లారెడ్డి, ఎం.కొమురయ్యలు పరిశీలించారు. ఈ సందర్బంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మూసీ నదిలోకి కెమికల్ వ్యర్థాలను డంపింగ్ చేస్తున్న వారిని కఠినం గా శిక్షించాలన్నారు. మూసీ లోకి కెమికల్ వ్యర్థాలను డంపింగ్ చేస్తున్న వారిని గుర్తించడంలో ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సంఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేయాలన్నారు. కెమికల్ వ్యర్థాలను మూసీలోకి వదులుతున్నా రంటే ప్రజల ప్రాణాలతో ఆడుకుం టున్నట్లే అని వాపోయారు.

**కేసులు నమోదు చేశాం : ఇన్స్పెక్టర్ కె. క్యాస్ట్రో :**

మూసీ నదిలోకి కెమికల్ వ్యర్థాలను డంపింగ్ చేస్తున్న సంఘటనలో ఆ స్థలాన్ని లీజుకు తీసుకున్న వెంకటేశ్తో పాటు ట్యాంకర్ డ్రైవర్ దేవదాసును అరెస్ట్ చేశాం. వారిపై కేసులు నమోదు చేశాం. కెమికల్ వ్యర్థాల పరీక్షల కోసం పీసీబీ అధికా రులు ట్యాంకర్ను తీసుకువెళ్లారు . కెమికల్ వ్యర్థాలను మూసీ లోకి ఎప్పటి నుంచి వదులుతున్నారు.. ఎక్కడెక్కడి నుంచి తీసుకు వస్తున్నారు.. అనే వివరాలను సేకరిస్తున్నాం.

## నేడు శివరాంపల్లి, కిస్మత్ పూర్, షాపూర్‌లలో విద్యుత్ సరఫరాల అంతరాయం

**రాజేంద్రనగర్, నవంబర్ (నమస్తే ఉదయం):**
కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో గల ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ విద్యుత్ క్రీడల పరిధిలో బుధవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాలైన



కేటీటీ కాలనీ, శ్రీ బాలాజీ ఎంక్లేవ్, రాజా క్షేత్ర, గిరి దారి, గిరి దారి విస్తా, దర్గా కలిస్తాన్, ఎల్వి ప్రసాద్, కీర్తి విల్లాస్, నమః, మ్యాప్ హోర్ కన్స్ట్రక్షన్, రాక్ చర్చ్ విద్యుత్ ఫిల్టర్ పరిధిలో గల ప్రాంతాలైన శ్రీ సాయి కాలనీ, గవర్నమెంట్ స్కూల్, రాఘవేంద్ర కాలనీ, ఫైన్ ఆర్ట్స్ కాలనీ, ఎన్నారై టౌన్షిప్, రాధా రియాలిటీ, వివేకానంద కాలనీ, యాదాద్రి కాలనీ, ఓంనగర్ కాలనీ, ఎస్ ఎం ఎంక్లేవ్-1,2, సి ఎల్ విల్లాస్, పూజ విల్లాస్, రాక్ చర్చ్, క్రితి విల్లాస్, కిస్మత్పూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన రాఘవేంద్ర కాలనీ కిస్మత్పూర్ శివ సాయి కాలనీ బాబమ్మ కాలనీ మైత్రి కాలనీ వినాయక నగర్, మారుతీ కాలనీ, ఎస్సీ బస్తి శ్రీకృష్ణ కాలనీ, బిల్లా గ్రీన్ ,ఆధ్యా విల్లాస్, ఓ ఎన్ ఎక్స్ విల్లాస్ ,గృహ శిపి, గిరిదారి అపార్ట్మెంట్, హనుమాన్ టెంపుల్, విద్యాపీఠం విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన టైమ్స్ స్కూల్, శ్రీనివాస ఎంక్లేవ్, ధాత్రి లేఅవుట్, విద్యాపీఠం, భవాని కాలనీ, ఎస్ ఎం ఆర్, ఆనంద నగర్, కృష్ణానగర్ కాలనీ, లునిత విల్లాస్, సిరి ఎంక్లేవ్ రామకోటయ్య వెంచర్ వైష్ణవి బండ్లగూడ విలేజ్ శివాజీ యూత్ బిల్డింగ్ బృందావ కాలనీ ,బండ్లగూడ గ్రామపంచాయతీ, హెచ్ఎండిఏ అవుట్ సిరిమల్లె విహార్ పోచమ్మ టెంపుల్, డిఫెన్స్ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన ఆర్మీ నిర్మాన్, ట్రంప్ విల్లా, సాయిబాబా కాలనీ, డిఫెన్స్ కాలనీ, రాంకీ విల్లా, ఖాదర్ ఎన్నారై, ప్రాంతాలలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

**శివరాం పల్లి లో...**

నేషనల్ పోలీస్ అకాడమీ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల నిమిత్తం బుధవారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు రాఘవేంద్ర కాలనీ విద్యుత్ ఫీడర్, శివరాంపల్లి విద్యుత్ ఫీడర్, బాబుల్ రెడ్డి నగర్ విద్యుత్ ఫీడర్, ఎన్టీఆర్ నగర్ విద్యుత్ ఫీడర్, హసన్ నగర్, సాయిబాబా నగర్ ఫీడర్ పరిధిలలో గల ప్రాంతాలైన రాఘవేంద్ర కాలనీ, కింగ్స్ కాలనీ, ఎన్పీఏ కాలనీ, వీకర్ సెక్షన్ కాలనీ, ప్రభుత్వ పాఠశాల, మోహన్ రెడ్డి నగర్, బాబుల్ రెడ్డి నగర్, బాబా నగర్, ఎన్టీఆర్ నగర్, హసన్ నగర్, శివరాంపల్లి, అరంఘర్, మార్కండేయ నగర్, ప్రశాంత్ కాలనీ, ప్రజా భవన్, శ్యామలా నగర్, సోలిటరీ స్కూల్ ప్రాంతం లలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తెలిపారు.

**షాపూర్‌లో...**

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని జూకల్ విద్యుత్ సబ్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు జూకల్, ఎర్రగుంట తండా, పిల్లోని గూడా, అచ్చంపేట విల్లాస్ ప్రాంతాలులో విద్యుత్ సరఫరాలా అంతరాయం ఉంటుందని షాపూర్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న చర్లపల్లి కాలనీ సమాఖ్య ప్రతినిధులు

# కాలనీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్, నవంబర్ 26(నమస్తే ఉదయం):** కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ కార్యవర్గం అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.
ఈ కార్యక్రమంలో సమాఖ్య ఉపాధ్యక్షులు సత్తిరెడ్డి, గంప కృష్ణ, శ్రీనివాస్ నాయక్, కట్కూరి బుచ్చిరెడ్డి, పనగట్ల చక్రపాణి గౌడ్, సారా వినోద్ ముదిరాజ్, యావపురం రవి, సింగిరెడ్డి నరసింహారెడ్డి, బివి నరసింహారెడ్డి, ఎల్లు యాదిరెడ్డి, తిరుమల కృష్ణ గౌడ్,బూరుగు నరసింహ, బర్ల రామచంద్రారెడ్డి, కొండగళ్ల అశోక్, షాబాద్ దామోదర్ రెడ్డి, ఉల్లెంగుల శివలింగం, శ్రీశైలం, నరసింహ వంశరాజ్, లంక దాసరి సుధాకర్,పెంటేష్, ఈగ తేజ, కొమ్ము రమేష్, కొమ్ము సురేష్, జైపాల్ రెడ్డి రాళ్ల బండి శ్రీనివాస్ వీరబ్రహ్మం చల్మారెడ్డి నరసింహారావు రాజిరెడ్డి ఉప్పలయ్య, ప్రసాదరెడ్డి తదితరులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శాలువాలు కప్పి అభినందించారు.

# "మిస్ యు" అంటున్న సిద్ధార్థ్



హీరో సిద్ధార్థ్ నటించిన లేటెస్ట్ మూవీ మిస్ యు. ఎన్ రాజశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం నవంబర్ 29న గ్రాండ్ రిలీజ్ కి సిద్ధం అవుతోంది. ఈ మేరకు రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. 7 మైల్స్ పర్ సెకండ్ సంస్థ నిర్మాణంలో ఈ చిత్రం తెరకెక్కింది. ఆషిక రంగనాథ్ హీరోయిన్ గా నటించారు. ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది. సిద్ధార్థ్ తో పాటు హీరోయిన్ ఆశిక రంగనాధ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో సిద్ధార్థ్ మాట్లాడుతూ... నా తెలుగు ప్రేక్షకులకు నమస్కారం. మిస్ యు సినిమా నాకు చాలా ప్రేత్యేకం, డైరెక్టర్ రాజశేఖర్ వచ్చి ఈ కథ చెప్పినప్పుడు చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది, చాలా రోజుల తరువాత ఒక క్యూట్ లవ్ స్టోరీ తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాను. గిబ్రాన్ ఈ సినిమా కోసం ఎనిమిది సూపర్బ్ ట్యూన్స్ ఇచ్చారు. మ్యూజికల్ లవ్ స్టోరీ గా మిస్ యు సినిమా నవంబర్ 29న థియేటర్స్ లో రాబోతోంది. ఈ సినిమా మీద నాకు నమ్మకం ఉంది, ఆడియన్స్ తప్పకుండా ఈ సినిమాను బాగా రిసీవ్ చేసుకుంటారని అనిపిస్తుంది. ఈ చిత్ర నిర్మాత శామ్యూల్ మాత్యూస్ డైరెక్టర్ రాజశేఖర్ అడిగింది ఇచ్చారు, సినిమాను మంచి ప్రొడక్షన్స్ వాల్యూస్ తో నిర్మించారు, మంచి ప్యాషన్ ఉన్న నిర్మాత, ఈ జనరేషన్ లో ఉన్న యంగ్ స్టర్స్ కు ఈ మూవీ బాగా కనెక్ట్ అవుతారు, అన్ని ఎలిమెంట్స్ తో మిస్ యు సినిమా రాబోతోంది. ఈ సినిమా తరువాత నాకు మరిన్ని మంచి లవ్ స్టోరీస్ రాబోతున్నాయి. మిస్ యు సినిమాను తెలుగులో నవంబర్ 29న రిలీజ్ చేస్తున్న ఏషియన్ సురేష్ సంస్థ కు ప్రేత్యేక కృతజ్ఞతలు. త్వరలో మరిన్ని మంచి సినిమాలతో మీముందుకు రాబోతున్నాను అన్నారు.

# అఖిల్ అక్కినేని నిశ్చితార్థం



అక్కినేని వారి ఇంట షాకింగ్ మీద షాకింగ్న్యూస్‌లు చెబుతున్నారు. ఏంటా షాకింగ్ అనుకుంటున్నారా... అదే ఇప్పటికే అక్కినేని నాగచైతన్య-శోభిత ధూళిపాళ వివాహం జరుగుతున్న సమయంలోనే తన రెండో కుమారుడి పెళ్లిపై నాగార్జున సంచలన ప్రకటన చేశారు. తనకు కాబోయే కోడలి పేరును ప్రకటించారు. త్వరలోనే వారి పెళ్లి చేయనున్నట్లు అధికారికంగా వెల్లడించారు. ఈ సందర్భంగా కొత్త జంటకు శు భాకాంక్షలు తెలుపుతూ ప్రకటన విడుదల చేశారు. తన కుమారుడు అఖిల్ నిశ్చితార్థం చేసుకున్నట్లు నాగార్జున ప్రకటించి శుభాకాంక్షలు తెలిపారు. జైనాబ్ రావడ్జీతో నేడు అఖిల్ ఎంగేజ్ మెంట్ అయింది. ఈ విషయాన్ని తాజాగా అక్కినేని ఫ్యామిలీ ప్రకటించింది. కుటుంబసభ్యులు, అతికొద్ది మంది సన్నిహితుల సమక్షంలో వీరి ఎంగేజ్ మెంట్ జరిగింది. వచ్చే ఏడాది వివాహం జరగనుంది. జైనాబ్ వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# 'రౌడీ వేర్' బ్రాండ్ కు "ఔట్ లుక్ ఇండియా బిజినెస్ అవార్డ్"

స్టార్ హీరో విజయ్ దేవరకొండ రౌడీ వేర్ బ్రాండ్ మరో గౌరవాన్ని దక్కించుకుంది. యూత్ లో ఈ బ్రాండ్ కున్న ప్రత్యేకత అందరికీ తెలిసిందే. తాజాగా ఔట్ లుక్ ఇండియా నిర్వహించిన బిజినెస్ అవార్డ్స్ 2024లో ఐకానిక్ ఇండియన్ స్ట్రీట్ వేర్ బ్రాండ్ అవార్డ్ రౌడీ వేర్ బ్రాండ్ గెల్చుకుంది. విజయ్ దేవరకొండ తరుపున ఆనంద్ దేవరకొండ ఈ అవార్డ్ ప్రదానోత్సవంలో పాల్గొని బహుమతి స్వీకరిం చారు. ఈ సందర్భంగా హీరో విజయ్ దేవరకొండ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. రౌడీ వేర్ ను ఐకానిక్ బ్రాండ్ గా మార్చిన రౌడీస్ తో పాటు తన రౌడీ వేర్ టీమ్ కు విజయ్ దేవరకొండ థ్యాంక్స్ చెప్పారు. ఇలాగే సక్సెస్ ఫుల్ గా రౌడీ వేర్ ను ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు. స్టైలింగ్, మేకోవర్ లో తనకున్న ప్యాషన్ తో రౌడీ వేర్ బ్రాండ్ ను ఎప్పటికప్పుడు సరికొత్తగా యూత్ కు రీచ్




# "మెగా స్టార్ ఫ్యాన్" మూవీ ట్రైలర్



అల్లు ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌పై అల్లు శ్రీరాములు నాయుడు గారి నిర్మాణం లో కిరణ్ వారియర్ దర్శకత్వం లో తెరకెక్కుతున్న చిత్రం "మెగా స్టార్ ఫ్యాన్" ఈ సినిమా లో పింగ్ పాంగ్ సూర్య, డార్లింగ్ ఫేమ్ నర్సింహా కీలక పాత్రలలో నటించగా ఈ సినిమా ట్రైలర్ ను డైరెక్టర్ ఏ.కోదండ రామి రెడ్డి చేతులు మీదుగా విడుదల చెయ్యడం జరిగింది.

కోదండ రామి రెడ్డి మాట్లాడుతూ... సినిమా ట్రైలర్ చాలా బాగుంది మెగా అభిమానులు ఈ సినిమాని ఆదరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాన.. ఈ సినిమాలో నటించిన నటీనటులకు మరియు దర్శక నిర్మాతలకు ఆయన అభినందనలు తెలిపారు.

ఈ చిత్ర నిర్మాత అల్లు శ్రీరాములు నాయుడు మాట్లాడుతూ మా ట్రైలర్ దర్శకుడు కోదండరామి రెడ్డి చేతుల మీదుగా విడుదల అవ్వడం చాలా ఆనందంగా ఉంది .. చిరంజీవి మరియు కోదండ రామిరెడ్డి కాంబినేషన్ లో వచ్చిన ఎన్నో సినిమాలు ఎంత విజయం సాధించాయి మన అందరికి తెలుసు ..

మా సినిమా కూడా ఈ నవంబర్ 29 న విడుదల అవుతుంది .. ప్రేక్షకులందరూ చూసి ఆదరించాలని అన్నారు.



ఆర్ కె ఫిలిమ్స్ పతాకంపై ప్రతాని రామకృష్ణ గౌడ్ నిర్మాతగా, బ్యూటీ క్వీన్ లక్ష్మీ రాయ్ ప్రధాన పాత్రలో గురుప్రసాద్ దర్శకత్వంలో తమిళంలో విడుదలై ఘన విజయాన్ని సాధించిన "ఝాన్సీ ఐపీఎస్" చిత్రం ఈనెల 29న తెలుగులో గ్రాండ్ గా విడుదలకు సిద్దమైంది. ఈ చిత్రాన్ని అత్యధిక థియేటర్లలో భారీ స్థాయిలో రిలీజ్ కు ప్లాన్ చేశారు నిర్మాత ఆర్.కె. గౌడ్.

# "ఝాన్సీ ఐపీఎస్"గా ఆకట్టుకుంటదా?

తాజాగా "ఝాన్సీ ఐపీఎస్" సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత ఎ గురురాజ్ మాట్లాడుతూ – "ఝాన్సీ ఐపీఎస్" సినిమా కంటెంట్ చాలా పవర్ ఫుల్ గా ఉంది. ఈ చిత్రంలో లక్ష్మీ రాయ్ యాక్షన్ ప్రేక్షకుల్ని బాగా ఆకట్టు కుంటుంది. ఈ చిత్రం మంచి ఆదరణ పొంది నిర్మాతగా రామకృష్ణ గౌడ్ గారికి విజయాన్ని అందించాలని కోరుకుంటున్నా అన్నారు.



# వేదికకి "ఫియర్" ఏంటో?

హీరోయిన్ వేదిక లీడ్ రోల్ లో నటిస్తున్న సినిమా "ఫియర్". ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై ప్రొడ్యూసర్స్ డా. వంకి పెంచలయ్య, ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. సుజాత రెడ్డి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు డా. హరిత గోగినేని ఫియర్ మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్ లో కనిపించనున్నారు. "ఫియర్" సినిమా విడుదలకు ముందే వివిధ అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఫిలిం ఫెస్టివల్స్ లో 70 కి పైగా అవార్డ్స్ లను గెల్చుకుని కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. "ఫియర్" సినిమా రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేశారు మేకర్స్. డిసెంబర్ 14న ఈ చిత్రాన్ని గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంలో రిలీజ్ చేసిన "ఫియర్" టీజర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది.


Printed and Published MEKALA DAMODAR REDDY on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733